ప్రతిపక్షం

www.prathipaksham.in

సోమవారం 13.10.2025 | Published from: Hyderabad | సంపుటి: 18 సంచిక: 203 పేజీలు:10 వెల రూ. 5/-

వర్టస్ వరల్డ్ అథ్లెటిక్స్ టోర్నీలోజువాంజి దీప్తికి స్వర్ణం 10

@prathipaksham | prathipaksham tv telugu

ఎస్సారెస్పీ స్టేజ్ -2కు దామన్న పేరు

'ఆర్డీఆర్ స్టేజ్ 2' గా నామకరణం

24 గంటలలోగా జీఓ విడుదల చేస్తాం

ఎస్ఆర్ఎస్పీ ద్వారా నల్గొండ జిల్లాకు గోదావరి జలాలు ఇవ్వాలని రాంరెడ్డి కొట్లాడారని సీఎం గుర్తు చేశారు. అప్పటి చంద్రబాబు ప్రభుత్వంపైన ఒత్తిడి తీసుకువచ్చి ఎస్ఆర్ ఎస్పీ స్టేజ్ 2 ప్రారంభమయ్యేలా పోరాటాలు చేసిన మహానేత అని సీఎం తెలిపారు. సూర్యాపేట నుంచి పనిచేసినా తుంగతుర్తి కార్యకర్తలను కాపాడుకున్నారని, తెలంగాణలో టైగర్ దామన్న గా గుర్తింపు తెచ్చుకున్నారని వివరించారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ 50 వేల మెజార్టీ తో గెలవడం వెనుక దామోదర్ రెడ్డి కృషి, పట్టుదల కూడా ఉందన్నారు. జోడెద్దుల్లా రాంరెడ్డి వెంకట్ రెడ్డి, దామోదర్ రెడ్డి కాంగ్రెస్ జెండాను కాపాడారన్నారు.

- ఆస్తులను కరిగించి పార్టీ కోసం పని చేశారు
- వేలాది ఎకరాల వారసత్వ భూములు త్యాగం చేశారు
- పార్టీతో పాటు కార్యకర్తలను కాపాడుకున్నారు
- ఫ్లోరైడ్ పీడిత గ్రామాలకు గోదావరి జలాలు తెచ్చారు
- ఇందుకోసం గత ప్రభుత్వంపై పోరాటం చేశారు
- ఆయన కుటుంబానికి పూర్తి అండగా ఉంటాం
- సోనియా, రాహుల్, ఖర్గే తీవ్ర సంతాపం తెలిపారు
- రాంరెడ్డి దామోదర్‌రెడ్డి మరణం తీరని లోటు
- సంస్మరణ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్, అక్టోబర్ 12: కాంగ్రెస్‌పార్టీకి, కార్యకర్తలకు నల్గొండ జిల్లాలో రాంరెడ్డి దామోదర్ రెడ్డి తన ఆస్తులను కరిగించి పనిచేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఆయన మరణం చాలా బాధకరమన్నారు. ఆదివారం తుంగతుర్తిలో జరిగిన రాంరెడ్డి దామోదర్ రెడ్డి సంస్మరణ సభలో సీఎం మాట్లాడారు. ఎస్సారెస్పీ స్టేజ్ 2 పేరును 'ఆర్డీ ఆర్ స్టేజ్ 2 గా నామకరణం' చేస్తూ 24 గంటలలో జీఓ ఇస్తామన్నారు. దీంతో ఆయనకు నిజమైన నివాళి అర్పించినట్లు అవుతుందని తెలిపారు. గత ప్రభుత్వంపై పోరాడి ఎస్సారెస్పీ స్టేజ్ 2ని సాధించి, గోదావరి జలాలు రప్పించడంలో దివంగత నేత రాంరెడ్డి దామోదర్ రెడ్డి క్రియాశీలక పాత్ర పోషించారని ప్రశంసించారు. రాంరెడ్డి దామోదర్ రెడ్డి ప్రజా జీవితంలో ఆస్తులను అన్నింటిని కరిగించి కార్యకర్తలు, పార్టీ కోసం పనిచేశారని ప్రశంసించారు. ఒక్కసారి ప్రజా ప్రతినిధి అయితేనే ఆస్తులు

..:: మిగతా 2లో

బీసీ కోటా సాధించి తీరుతాం

ఐక్యంగా ఉండి పోరాడుతాం

- అందుకోసమే బీసీ జేఏసీ ఏర్పాటు
- చైర్మన్ గా ఆర్. కృష్ణయ్య, వర్కింగ్ చైర్మన్ గా జాజుల
- 13న రోడ్ల దిగ్బంధం, 14న రాష్ట్ర బంద్ వాయిదా
- 18న సంయుక్తంగా రాష్ట్ర బంద్ కు పిలుపు
- బీసీ నిరసనను గల్లీ నుంచి ఢిల్లీ దాకా వినిపిస్తాం
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సెగ పుట్టిస్తాం
- జెండా, ఎజెండాను పక్కనపెట్టి బీసీలు ఏకం కావాలి
- బీసీ జేఏసీ ఆవిర్భావం సందర్భంగా ఆర్. కృష్ణయ్య

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్, అక్టోబర్ 12: రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ ఉద్యమాన్ని ఉధృతం చేసి ముందుకు తీసుకుపోవడానికి బీసీలంతా ఐక్యంగా ముందుకు కదులుతున్నారు. ఇందులో భాగంగానే ఆదివారం నాడు బీసీ ఐక్య కార్యాచరణ కమిటీ బీసీ జేఏసీ ఏర్పాటైంది. నగరంలోని హోటల్ అశోకాలో బీసీ సంఘాలు, కుల సంఘాలు, మేధావులు, ఉద్యోగులు సమావేశమయ్యారు. బీసీ రిజర్వేషన్ పై హైకోర్టు స్టే విధించడం, సుప్రీంకోర్టు ద్వారా కూడా అడ్డుకోవాలని రెడ్డి జాగృతికి చెందిన నేతలు ప్రయత్నిస్తుండడం తదితర అంశాల గురించి చర్చించారు. తమ సంఘాల ద్వారానే కాకుండా, ఉమ్మడి ఎజెండాతో బీసీ జేఏసీ ఏర్పాటు చేసుకుని ఉద్యమాన్ని ఉధృతం చేయాలని తీర్మానించారు. బీసీ జేఏసీ చైర్మన్ గా ఆర్. కృష్ణయ్య, వర్కింగ్ చైర్మన్ గా జాజుల శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ గా వీజీఆర్ నారగోని, కో చైర్మన్లుగా రాజారాం యాదవ్, దాసు సురేశ్, సమన్వయకర్తగా గుజ్జ కృష్ణను

..:: మిగతా 2లో



అవసరమైతే పోరాటానికి వెనుకాడం

చైనా దిగుమతులపై అదనంగా 100 శాతం సుంకాలు విధిస్తున్నట్లు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించడంపై చైనా స్పందించింది. సుంకాల విషయంలో అగ్రరాజ్యం ద్వంద్వ ప్రమాణాలను అనుసరిస్తోందని చైనా దుయ్యబట్టింది.

9

బిహార్ లో ఎన్డీయే సీట్ల పంపకాలు

బిహార్ శాసన సభ ఎన్నికల కోసం ఎన్డీయే పక్షాల మధ్య సీట్ల పంపకం ఖరారైంది. మొత్తం నియోజకవర్గాలు 243 కాగా, బీజేపీ, జేడీయూ చెరి 101 స్థానాల్లో పోటీ చేయనున్నాయి.

9

పాకిస్తాన్.. అఫ్గానిస్తాన్ ఘర్షణలు తీవ్రం

కిస్తాన్, అఫ్గానిస్తాన్ మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. తాలిబన్ ప్రభుత్వ ప్రధాన అధికార ప్రతినిధి జబీహుల్లా ముజాహిద్ మాట్లాడుతూ.. డ్యూరండ్ లైన్ వెంబడి ప్రతీకార కార్యకలాపాల్లో 19 పాకిస్థానీ సెక్యూరిటీ ఔట్‌పోస్టులను ధ్వంసం చేశామని చెప్పారు.

..:: 9లో

ఇక భూ సమస్యలకు చెక్

- నిషేధిత భూముల జాబితా రెడీ
- త్వరలో గెజిట్ ప్రకటన విడుదల
- రాష్ట్రవ్యాప్తంగా 2.50 కోట్ల ఎకరాలు
- 1.53 కోట్ల ఎకరాలు వ్యవసాయ భూమి
- రోడ్లు ఇంటి స్థలాలు 77లక్షల ఎకరాలు
- పట్టాదారు పుస్తకాలు లేనివి 18 లక్షల ఎకరాలు

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్, అక్టోబర్ 12: భూ సమస్యలతో సతమతమవుతున్న ప్రజలకు తెలంగాణ ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. హైకోర్టు ఆదేశాల మేరకు భూమి రికార్డులలో ఉన్న అస్తవ్యస్తతలను సరిదిద్ది, అక్రమ రిజిస్ట్రేషన్లకు చెక్ పెట్టేందుకు చర్యలు చేపట్టింది. రాష్ట్రవ్యాప్తంగా నిషేధిత భూముల జాబితాను అధికారులు రూపొందించారు. రాష్ట్రంలో మొత్తం భూమి విస్తీర్ణం 2.50 కోట్లు ఎకరాలకుపైగా ఉండగా, ఇందులో 1.53 కోట్ల ఎకరాల వ్యవసాయ భూమికి మాత్రమే చట్టబద్ధమైన లావాదేవీలకు వీలు కల్పించే పట్టా పాస్‌బుక్‌లు జారీ అయ్యాయి. మిగతా కోటి ఎకరాలకుపైగా భూమిని నిషేధిత జాబితాలోకి చేర్చుతూ అధికారులు జాబితాను సిద్ధం చేశారు. ఈ మొత్తం భూమికి సంబంధించి లావాదేవీల నిలిపివేత నిమిత్తం

..:: మిగతా 2లో

నేడు 'జూబ్లీ హిల్స్' నోటిఫికేషన్

- వెంటనే నామినేషన్లు ప్రారంభం
- 21 వ తేదీ వరకు స్వీకరణ
- మార్గదర్శకాలు జారీ చేసిన అధికారులు
- ఉప ఎన్నికకు సర్వం సిద్ధం చేసిన ఈసీ

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్, అక్టోబర్ 12: జూబ్లీహిల్స్ శాసనసభ నియోజకవర్గ ఉప ఎన్నికకు సోమవారం నాడు నోటిఫికేషన్ విడుదల కానుంది. ఆ వెంటనే నామినేషన్ ప్రక్రియ ప్రారంభం అవుతుంది. 21 వరకు (ప్రభుత్వ సెలవు దినాలు మినహా) నామినేషన్ లు స్వీకరించనున్నారు. అభ్యర్థులు, రాజకీయ పార్టీలు

..:: మిగతా 2లో

ఇది అంబేద్కర్ 'రాజ్యాంగం' ఇచ్చిన బలం

అంతర్యుద్ధాలు, తీవ్ర గందరగోళ పరిస్థితులతో మన పొరుగు దేశాలు అల్లాడుతున్న వేళ భారత దేశం ఇంత బలంగా, ఐక్యంగా ఉందంటే అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే కారణమని చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్ పేర్కొన్నారు.

9

విలేకరులు కావలెను

ఉమ్మడి కరీంనగర్ జిల్లా

1, కరీంనగర్
2,మానకొండూర్
3, హుజురాబాద్
4,చొప్పదండి
5, హుస్నాబాద్
6, పెద్దపల్లి
7, మంథని
8 రామగుండం
9, జగిత్యాల
10, కోరుట్ల
11, ధర్మపురి
12, సిరిసిల్ల
13, వేములవాడ

సంప్రదించండి

949 052 4724 - 832 823 2362

ప్రతిపక్షం తెలుగు దినపత్రిక

ఢిల్లీకి చేరిన 'మంత్రుల పంచాయితీ'

- పొంగులేటి, కొండా సురేఖ వివాదం
- పీసీసీ చీఫ్ కు మంత్రి సీతక్క ఫిర్యాదు
- వివాదం త్వరగా ముగించాలని వినతి
- ఆలయ అభివృద్ధే ముఖ్యమని స్పష్టీకరణ
- కేబినెట్ వివాదాలపై అధిష్టానం ఫోకస్

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్, అక్టోబర్ 12: ఉమ్మడి వరంగల్ జిల్లా మంత్రుల మధ్య నెలకొన్న పంచాయితీ తాజాగా కీలక మలుపు తిరిగింది. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యవహారశైలిపై ఇద్దరు మహిళా మంత్రులు సీతక్క, కొండా సురేఖ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై పీసీసీ చీఫ్ ఆదివారం హైదరాబాద్‌లో స్పందించారు. మంత్రి పొంగులేటిపై మంత్రులు సీతక్క, కొండా సురేఖ ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. తమ ఇంటి సమస్యలను

..:: మిగతా 2లో

'ఆపరేషన్ బ్లూ స్టార్' తప్పు

పంజాబ్‌లోని స్వర్ణ దేవాలయాన్ని స్వాధీనం చేసుకోవడానికి 1984లో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన 'ఆపరేషన్ బ్లూ స్టార్ 'తప్పుడు మార్గం'గా కాంగ్రెస్ సీనియర్ నేత చిదంబరం అభివర్ణించారు.

9